# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 84 | పేజీలు: 4 | వెల: 4/- | బుధవారం ● 16, అక్టోబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

## మంత్రి సురేఖకు అమ్మవారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేత

**హైదరాబాద్, అక్టోబర్ 15 (నమస్తే ఉదయం):**
అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన జోగులాంబ అమ్మవారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని ఉదయాస్తమ సేవలో భాగంగా నిర్వహించిన నవ చండీ యాగ రక్షను ఆలయ అర్చకులు కొండా సురేఖకి అందించారు. హైదరాబాద్ జూబ్లిహిల్స్ లోని మంత్రి నివాసంలో మంగళవారం అర్చకులు మంత్రి సురేఖకి అమ్మవారి తీర్థ ప్రసాదాలను, శేషవస్త్రాలను అందించి, వేదాశీర్వచనం చేశారు. జోగులాంబ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం పట్ల ఈవో పురేందర్ కుమార్, ఇతర సిబ్బందిని మంత్రి సురేఖ అభినందించారు.





## వీఎల్ఎఫ్ రావడం గర్వకారణం

- దేశం ఉంటేనే మనం ఉంటాం
- ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీలు, రాజకీయాలు
- రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చేవారిని అనుమతించాలని విజ్ఞప్తి చేస్తున్నా
- వికారాబాద్ పూడూర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**వికారాబాద్,అక్టోబర్ 15 (నమస్తే ఉదయం):**
దేశ రక్షణలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక అడుగు ముందుకు వేయబోతోంది. దేశ రక్షణకు సంబంధించి కీలకమైన డిఫెన్స్,ఎన్.ఎఫ్.సీ లాంటి కేంద్రాలకు హైదరాబాద్ గుర్తింపు పొందింది. కొందరు వీఎల్ఎఫ్ ను వివాదం చేసే ప్రయత్నం చేస్తున్నారు.

వీఎల్ఎఫ్ తో ప్రజలకు అన్యాయం జరుగుతుందని అపోహాలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులోనూ 1990లో ఇలాంటిదే ప్రారంభించారు. అక్కడి ప్రజలకు ఎలాంటి నష్టం జరగలేదు. దేశంలో రెండో వీఎల్ఎఫ్ మన ప్రాంతంలో రావడం గర్వకారణం. ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తించాలి. వివాదాలకు తెరలేపుతున్నవారు దేశ రక్షణ గురించి ఆలోచన చేయాలి. దేశం ఉంటేనే మనం ఉంటాం. మనం ఉంటేనే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. దేశ రక్షణ కోసం ఏర్పాటు చేసే ప్రాజెక్టులను కూడా రాజకీయాల కోసం వివాదం చేసేవారికి కనువిప్పు కలగాలి.

2017లోనే భూ బదలాయింపు, నిధుల కేటాయింపు లాంటి పూర్తి నిర్ణయాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయి. ప్రాజెక్టును ప్రారంభించాలని రాజ్ నాథ్ సింగ్ అడగగానే మేం కొనసాగించాం. దేశ రక్షణ విషయంలో రాజీ పడొద్దనే పనులు ప్రారంభించాలని



అధికారులను ఆదేశించా. పర్యావరణ ప్రేమికులకు నేను ఒకటే చెబుతున్నా. దేశం, దేశ ప్రజలు సురక్షితంగా ఉంటేనే పర్యావరణ రక్షణ గురించి ఆలోచించగలం. దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్ట్ ను వివాదాస్పదం చేయడం సమంజసం కాదు. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీలు, రాజకీయాలు. దేశ రక్షణ విషయంలో కలిసికట్టుగా ముందుకెళ్లాలి.

వీఎల్ఎఫ్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉంటుంది. ఇక్కడ ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చేవారిని అనుమతించాలని, కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ కి విజ్ఞప్తి చేస్తున్నా. ఆలయానికి ఇబ్బందులు కలిగించొద్దని కోరుతున్నా.

ప్రజల సెంటిమెంట్, విశ్వాసాన్ని గౌరవించి ఆలయానికి వెళ్లేందుకు దారి ఇవ్వాలని కోరుతున్నా. ఈ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే విద్యా సంస్థల్లో, ఈ ప్రాంత ప్రజలకు 1/3వ వంతు సీట్లు కేటాయించాలని కోరుతున్నా.

## రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి

- కార్యదర్శులు పూర్తి బాధ్యత వహించి, పాఠశాలలు సందర్శించాలి
- మెస్ చార్జీల పెంపుపై త్వరితగతిన కసరత్తు పూర్తి చేయండి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్,అక్టోబర్ 15 (నమస్తే ఉదయం):**
ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు అన్నారు. మంగళ వారం బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

బోధన జరుగుతున్న తీరుపై నిపుణులతో పర్యవేక్షణ జరిపించి ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు, సల హాలు ఇప్పించాలని కోరారు. విద్యార్థుల మెస్, కాస్మోటిక్స్ బిల్లులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నాం.. అధికారులు ఈ విషయాలకే పరిమితం కాకుండా బోధనలో నాణ్యతను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ (TLM) వినియోగం పెంచండి, కంప్యూటర్లు, సైన్స్ ఇతర ల్యాబ్ల వినియోగాన్ని విస్తృతం చేయాలని ఆదేశించారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థల సెక్రటరీలు క్షేత్రస్థాయిలో ఉండాలి, ప్రతిరోజు ఒక పాఠశాలను పరిశీలించాలి, వెళ్ళామా, వచ్చామా అన్న పద్ధతిలో కాకుండా సగం పూట అక్కడే ఉండి అన్ని రకాల విషయాలను సమీక్షించాలని ఆదేశించారు.

నెలాఖరులోగా కార్యదర్శులు ఎన్ని విద్యా సంస్థలను సందర్శించారు, ఏ ఏ అంశాలను గమనించారు, ఏ చర్యలు చేపట్టారు నివేదిక ఇవ్వాలని అన్నారు. కార్యదర్శులు పర్యటించి సమస్యలు పరిష్కరించడం ద్వారా సిబ్బందికి



భరోసా ఏర్పడుతుంది అన్నారు.

ప్రధానంగా అద్దె భవనాల్లో ఉన్న రెసిడెన్షియల్ పాఠ శాలలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అద్దె భవనాల యజమాలతో మాట్లాడి ఒప్పందం మేరకు విద్యాసంస్థ భవనంలో అన్ని సౌకర్యాలు కల్పించేలా నేను వెంటనే చర్యలు చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. అద్దె భవనాల కిరాయి బిల్లుల పెండింగ్లపై సమీక్షించి.. నిధుల విడుదలకు వెను వెంటనే ఆదేశాలు జారీ చేశారు

పభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సమాచారం అందించాం, వారు విజిట్ చేసిన సమయంలో స్థానికంగా ఉన్న సమస్యలపై నేరుగా రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శిలనే ప్రశ్నిస్తా రన్న విషయాన్ని గమనంలో పెట్టుకోవాలని తెలిపారు.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వ రెసిడెన్షి యల్ విద్యాసంస్థల్లోని విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని ఓ నిర్ణయం తీసుకున్నాం. ఈ క్రమంలో సంబంధిత అధికా రులు సమావేశమై అన్ని రకాల అంశాలను పరిశీలించి మెస్ ఛార్జీల పెంపుపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మెస్ చార్జీలతో పాటు కాస్మో టిక్స్, టూటర్ల చార్జీల పెంపు పైన నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు.

సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, రెసిడెన్షియల్ పాఠశాలల సెక్రటరీలు సైదులు, తఫ్సీల్ ఇక్బాల్, సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


## క్యాట్‌లో ఐఏఎస్‌లకు చుక్కెదురు

- ఐఏఎస్‌ల వాదన త్రోసిపుచ్చిన క్యాట్
- ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసినప్పుడు ఎందుకు స్పందించలేదు?
- ధిక్కరణ పిటిషన్ ఎందుకు దాఖలు చేయలేదు?
- ఏపీలో వదర బాధితులకు సేవచేయాలని లేదా?
- ఐఏఎస్ అధికారులకు క్యాట్ ప్రశ్నలు
- ఎవరి రాష్ట్రాలకు వారు వెళ్లాల్సిందేనని ఆదేశం

**హైదరాబాద్,అక్టోబర్ 15 (నమస్తే ఉదయం):**
క్యాట్‌కు వెళ్లిన ఆ ఐఏఎస్‌ల పోరాటం ఫలించలేదు. ప్రస్తుతం విధులు నిర్వర్తించే చోటే కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ క్యాట్‌ను ఆశ్రయించిన తెలంగాణ, ఏపీ ఐఏఎస్ అధికారులకు చుక్కెదురైంది. వారి పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు క్యాట్ నిరాకరించింది.

ఏపీకి కేటాయించినా ఇంకా తెలంగాణలోనే విధులు నిర్వర్తిస్తున్న ఆమ్రపాలి, వాణీప్రసాద్, రోనాల్డ్‌రాస్, వాకాటి కరుణబీ తెలంగాణకు కేటాయించినా ఏపీలో విధులు నిర్వర్తిస్తున్న సృజనను తమ సొంత క్యాడర్ రాష్ట్రాలకు వెళ్లాల్సిందిగా ఇటీవల డీవోపీటీ ఆదేశాలు ఇచ్చింది. అయితే, డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ నలుగురు ఐఏఎస్‌లు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని క్యాట్ ను కోరారు.

ఈ పిటిషన్లపై క్యాట్ మంగళవారం విచారణ చేపట్టింది. ఐఏఎస్ అధికారుల తరపున న్యాయవాదులు వాదనలు వినిపించారు. డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతున్నామని వారు క్యాట్ కు విన్నవించారు. ఈ నెల 16న రిలీవ్ కావాలని డీవోపీటీ ఆదేశాలు ఇచ్చిందని, అయితే, హైకోర్టు ఆదేశాల మేరకు ఐఏఎస్‌ల అభ్యర్థనను




డీవోపీటీ పరిశీలించాలని న్యాయవాదులు కోరారు.

డీవోపీటీ నేరుగా నిర్ణయం తీసుకోకుండా, ఏక సభ్య కమిటీని నియమించిందని, కానీ ఐఏఎస్ ల కేటాయింపుపై నిర్ణయాధికారం డీవోపీటీకే ఉంటుందని వారు స్పష్టం చేశారు. అలాంటప్పుడు ఏక సభ్య కమిటీ సిఫారసును డీవోపీటీ ఎలా అమలు చేస్తుందని న్యాయవాదులు ప్రశ్నించారు. ఏక సభ్య కమిటీ డీవోపీటీకి ఇచ్చిన నివేదికను ఐఏఎస్ లకు ఇవ్వలేదని వారు క్యాట్ దృష్టికి తీసుకెళ్లారు. కమిటీ నివేదికను ఐఏఎస్ అధికారులకు ఇవ్వకుండానే డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చిందని ఆరోపించారు.

న్యాయవాదుల వాదనలు విన్న క్యాట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వరదల కారణంగా ఏపీలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. అలాంటప్పుడు ఏపీకి వెళ్లి వరద ప్రాంతాల్లో ప్రజలకు సేవ చేయాలని లేదా? అని ప్రశ్నించింది.

డీవోపీటీ ఏక సభ్య కమిటీని నియమించినప్పుడే ఐఏఎస్ లు ఎందుకు స్పందించలేదు? ధిక్కరణ పిటిషన్ దాఖలు ఎందుకు చేయలేదని క్యాట్ ప్రశ్నించింది. ఇలాంటి పరిస్థితుల్లో డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది.

## తెలంగాణలో పత్తి రైతుకు మద్దతు ధర కేవలం రూ.5 వేలేనా?

- కష్టించి పండించినా కొనుగోళ్లు చేయరా?
- గురుకులాలు శాశ్వతంగా మూసివేసే కుట్ర
- రేవంత్‌రెడ్డి సర్కారుపై 'ఎక్స్' వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్

**హైదరాబాద్,అక్టోబర్ 15 (నమస్తే ఉదయం):**
బడా భాయ్ రాష్ట్రంలో పత్తి రైతుకు పట్టాభిషేకం. చోటా భాయ్ పాలనలో మాత్రం పత్తి రైతు చిత్తు. గుజరాత్ లో మద్దతు ధరకు మించి రూ.8,257 రేటు. మరి తెలంగాణలో పత్తి రైతుకు కేవలం రూ.5 వేలేనా ? మార్కెట్ కు దిగుబడి వచ్చినా సీసీఐ కేంద్రాలెక్కడ ? ఇందిరమ్మ రాజ్యమని దళారుల రాజ్యం తెస్తారా ?రెండేళ్ల క్రితం పత్తికి 10 నుంచి 15 వేల ధర. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏమిటీ అనర్థం ? నిన్న పెట్టుబడి సాయం అందించలేదు.నేడు కష్టించి పండించినా కొనుగోళ్లు చేయరా? పత్తి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటం. ముందుచూపు లేని ముఖ్యమంత్రి వల్లే ఈ అన్యాయం.

గురుకులాలు శాశ్వతంగా మూసివేసే కుట్ర

ఢిల్లీకి మూటలు పంపేందుకు పైసలు ఉన్నాయి. కమిషన్లు వచ్చే బడా కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపులకు వేల కోట్లు ఉన్నాయి కానీ.. పేద



విద్యార్థుల చదువుకునే గురుకులాల అద్దెలు చెల్లించడానికి పైసలు లేవా ? సిగ్గు, సిగ్గు.. ఇది గురుకులాలు శాశ్వతంగా మూసివేసే కుట్ర లాగా కనబడుతున్నది.

## కేటీఆర్‌పై కేసు నమోదు

**హైదరాబాద్,అక్టోబర్ 15 (నమస్తే ఉదయం):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఉట్నూర్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. మూసీ సుందరీకరణ పేరుతో భారీ దోపిడీకి కుట్ర చేస్తు న్నారంటూ తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఆరోపణలపై సీరియస్ అయిన కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మూసీ ప్రాజెక్టులో రూ. 1.50 లక్షల కోట్ల స్కామ్ జరుగుతోందని, ఇందులో రూ. 25వేల కోట్లు ఢిల్లీకి పంపే ప్రయత్నం






చేస్తున్నారంటూ కేటీఆర్ ఆరోపించారు. ప్రజా సొమ్మును లూటీ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు, రూ. 1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.

ఈ ఆరోపణలపై కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే.. ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూర్ పీఎస్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కేటీఆర్ ఆరోపణలకు సంబంధించిన విజువల్స్‌ని పోలీసులకు అందజేశారు. వీటి ఆధారంగా ఉట్నూర్ పోలీసులు కేటీఆర్‌పై కేసు నమోదు చేశారు.తాజా పరిణామాలతో హైడ్రాపై ఆరోపణల వర్షం తగ్గే అవకాశం లేకపోలేదు.

## గురుకులాలకు తాళం వేస్తే కఠిన చర్యలు

- గేట్లకు తాళాలు వేసిన వారి పై క్రిమినల్ కేసులు
- కలెక్టర్లకు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు

**హైదరాబాద్,అక్టోబర్ 15 (నమస్తే ఉదయం):**
దసరా సెలవుల అనంతరం విద్యాశాఖకు సంబంధించి గురుకులాలు, కాలేజీలు, పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయి.70 శాతం గురుకులాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఇది ఈ 10 నెలల్లో పెట్టిన బకాయిలు కాదు ఇది యజమానులు గమనించాలి.గత కొద్ది సంవత్సరాలుగా రాని బకాయిలు అడగలేక.

ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి నాయకత్వంలో వివరాలు తెప్పించుకొని వాటిని విడుదల చేసి భవనాల సమస్యలు పరిష్కరించాలని సమావేశాలు కూడా నిర్వహించాము.నేడో రేపు నిధులు విడుదల చేసే సమయంలో ప్రభుత్వంతో ఎవరి మాటలు పట్టుకొని కావాల్సి కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని కోరుతున్న.

ఇది మంచిది కాదు ప్రభుత్వం బకాయిలు చెల్లించే ప్రక్రియ కొనసాగుతుంది. గురుకుల మంత్రిగా విజ్ఞప్తి చేస్తున్న ఇబ్బందితో గురుకుల పెట్టిన బ్యానర్లు వెంటనే తొలగించాలి.విద్యార్థులకు సక్రమంగా తరగతులు నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలి.లేదంటే ప్రభుత్వపరంగా చర్యలు ఉంటాయి. పాత బకాయిలు ఇప్పించే బాధ్యత మాది.

నేను ,ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అన్ని గురుకులాల పై సమీక్ష నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. గురుకుల భవనా యజమానులకు విజ్ఞప్తి వెంటనే బ్యానర్లు తొలగించాలి. విద్యార్థులకు స్వాగతం పలకండి. వారి విద్యా బోధనకు ఆటంకం కలిగిస్తే



చట్టపరంగా ఎటువంటి చర్యలు ఉంటాయో మీకు తెలుసు.

మీకు బకాయిని చెల్లించే బాధ్యత మాది లేదంటే నన్ను గాని, ముఖ్యమంత్రిని కానీ అధికారులను కలవండి. పాత బకాయిలతో సహా మెస్ చార్జీలు మూడురోజుల క్రితమే చెల్లించాం.గురుకులాలు తాళం వేసి తలుపులు వేస్తే కఠిన చర్యలు ఉంటాయి.

గురుకుల ప్రిన్సిపల్ అర్సీవో లు ఎక్కడైనా యజమానులు ఇబ్బందులు పెడితే, పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదులు చేయండి. క్రిమినల్ చర్యలు తీసుకోండి. కలెక్టర్‌లకి ఆదేశాలు ఇస్తున్నాం ప్రత్యామ్నాయంగా అక్కడ నుండి ఖాళీ చేసి వేరే భవనాలు చూడండి. బకాయిలు చెల్లించే బాధ్యత మాది.



ఇబ్రహీం బాగ్ విద్యుత్ నూతన డి ఈ రమేష్ చంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న డి ఇగా పదోన్నతి పొందిన చేవెళ్ల ఏడిఈ స్వామి



నూతన డి ఈ రమేష్ చంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న మోకిలా సబ్ డివిజన్ ఏ ఈలు ప్రదీప్ కుమార్, ప్రవీణ్, హాము నాయక్‌లు



డి ఈ రమేష్ చంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న చేవెళ్ల, షాబాద్ ఏ ఈ లు జానీ మోహినిద్దీన్, నరేందర్‌లు




డిఈ రమేష్ చంద్రకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంట్రాక్టర్ రాజశేఖర్ రెడ్డి



పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న ఇబ్రహీం బాగ్ డిఈ రమేష్ చంద్ర



డి ఈ రమేష్ చంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న చిలుకూరు సెక్షన్ ఏఈ



నూతన డి ఈ రమేష్ చంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్టిజన్ కృష్ణారెడ్డి




డి ఈ రమేష్ చంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఏ ఏ ఓ రాజు




నూతన డి ఇ రమేష్ చంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఏఈలు హథిరాం,హామూ నాయక్

## ఇబ్రహీంబాద్ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్‌గా రమేష్ చంద్ర

### డిఈ రమేష్ చంద్రకు శుభాకాంక్షలు వెల్లువ

**నార్శింగి, అక్టోబర్ 15(నమస్తే ఉదయం):** ఇబ్రహీం బాగ్ విద్యుత్ డివిజనల్ ఇంజనీరుగాఎం రమేష్ చంద్ర పదవి బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం నార్సింగిలోని విద్యుత్తు డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు.

రమేష్ చంద్ర డీఈగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డి ఈ స్వామి,అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ లు మేడి రమేష్,అంబేద్కర్, రాజేష్, అసిస్టెంట్ ఇంజనీర్లు నరేందర్, జానీ మొహినుద్దీన్, ప్రదీప్ కుమార్, ప్రవీణ్, దుర్గాప్రసాద్, సంతోష్, విద్యుత్ ఉద్యోగుల సంఘం నేత ఎం భాస్కర్ రెడ్డి,లు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడ డీఈ గా పనిచేసిన ఎం శివ శంకర్ రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్)గా బదిలీ అయ్యారు.



నూతన డి ఈ రమేష్ చంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న చేవెళ్ల ఏ డి ఈ రాజేష్ బాబు



నూతన డి ఈ రమేష్ చంద్రకు పుష్పగుచ్చం అందజేస్తున్న ఏ డి ఈ అంబేద్కర్

# ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి: కలకొండ కాంతయ్య

**రాజేంద్రనగర్ , అక్టోబర్ 15(నమస్తే ఉదయం):** ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రాజేంద్రనగర్ లో సిపిఐ జిల్లా ఆఫీసులో జిల్లా అధ్యక్షులు జే అంజయ్య అధ్యక్షతన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య మాట్లాడుతూ...

78 సంవత్సరాల స్వతంత్ర కాలంలో ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన వ్యవసాయ కార్మికులైన అనగారిన పేదలకు భూ పంపిణీ మాత్రం జరగడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పేదలకు భూములు ఇస్తాం... ఇండ్లు ఇస్తాం ...ఇళ్ల స్థలాలు ఇస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వస్తున్నారు తప్పా తీర పేదల సమస్యలు మాత్రం పరిష్కరించబడుతలేవని ఆయన ఆరోపించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలే వ్యవసాయ కార్మికులుగా కూలీలుగా జీవిస్తున్న పరిస్థితి ఉందని వారికి నేటికీ కూడు, గూడు, గుడ్డ వ్యవసాయం చేసుకుని బ్రతకడానికి భూమి లేకపోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరి తప్ప ఇంకోటి కాదు అని ఆయన ఘాటుగా విమర్శించారు ప్రభుత్వాలు తలుచుకుంటే పేదలకు భూమి రావడం పెద్ద పనేమీ కాదని బడా బాబుల చేతిలో వందలాది ఎకరాలు


సమావేశంలో మాట్లాడుతున్న కలకొండ కాంతయ్య

ఉన్నాయని ఆ భూములు ఎవడబ్బ సొమ్మని వాళ్ల పేరు పెట్టుకున్నారని ఆయన ప్రశ్నించారు.అసైన్మెంట్ చట్టాలు వచ్చినా చట్టం సక్రమంగా అమలు కాకపోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరికి తార్కారమని ఆయన అన్నారు. పేదల సమస్యలు పరిష్కారం కావాలంటే మొదట భూ పంపిణీ జరగాలని దానికోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భూ పోరాటలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గతంలో కూడా అనేక పోరాటాలు చేసి ఎర్రజెండా నాయకత్వన పేదలకు భూములుపంపిణీ చేసిన చరిత్ర ఎర్రజెండాలకున్నదని ఆయన తెలియజేశారు. ఎర్రజెండా ఎప్పుడు పేదలకు అండగా ఉంటుందని దానికోసం కార్యకర్తలు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గ్రామాలలో సమస్యలు తెలుసుకుని సమస్యలపై నిత్య పోరాటాలకు సిద్ధంగా వలసిన అవసరం ఉందని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా ప్రభుత్వం ఆరు గ్యారెంటీగా పథకాలను అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు.

నవంబర్ 29, 30 తేదీలలో రాష్ట్ర సమితి సమావేశాలు శంషాబాద్ లో నిర్వహించి మొదటి రోజు రాష్ట్రస్థాయి సెమినార్ కూడా నిర్వహించ తలపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు, మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు, రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ప్రభు లింగం, రాజేంద్రనగర్ మండల సిపిఐ కార్యదర్శి ఎండి రియాజ్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టి నరసింహారెడ్డి, బి కే యం యు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు శివాల లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గాలయ్య, జిల్లా సమితి సభ్యులు రాములు, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.


# ప్రజల మన్ననలు పొందేలా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలి:జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

### గ్రామాలలో క్రైం ప్రివెన్షన్ పై దృష్టి పెట్టాలి

### వార్షిక తనిఖీల్లో భాగంగా గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్ పి

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15(నమస్తే ఉదయం):** వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను,పోలీస్ స్టేషన్ పరిసరప్రాంతాలను పరిశీలించారు.

అనంతరం పోలీసు అధికారులు సిబ్బందితో ముఖాముఖి నిర్వహించారు. పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయ అని తెలుసుకొని సర్వీస్ కు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విధినిర్వహణలో పోలీస్ అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని, అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు అవార్డులు ప్రతినెలా ఇవ్వడం జరుగుతుందని , ఎవరికీ కేటాయించిన విధులు వారు బాధ్యతా నిర్వహించాలని, సిబ్బంది వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్టికల్ వారిగా అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలతో మరియు పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ఫిర్యాదు దారులందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ జిల్లా పరిధిలోనే ఉండి విధులు నిర్వహించాలని, సమయం దొరికినప్పుడు ఫ్యామిలీతో సంతోషంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు పోలీసు అధికారులు సిబ్బంది సమయం దొరికినప్పుడు వ్యాయామం, యోగ, ధ్యానం, వాకింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండి, మంచి క్రమశిక్షణ సమయపాలన పాటించాలని లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో 50% ఇంప్లిమెంటేషన్‌ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల


పోలీస్ స్టేషన్‌లో వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్.పి.శ్రీనివాసరావు


పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది సిబ్బందితో ఎస్ పి శ్రీనివాసరావు

పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవు తున్నాయి అడిగి తెలుసుకున్నారు, గత మూడు సంవత్సరాల నుండి నమోదవుతున్న కేసుల గురించి కంపారిటివ్ స్టేట్మెంట్ ను పరిశీలించి, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైల్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైల్లను పరిశీలించారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్ మరియు సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు, సిసీటిఎన్ఎస్ ప్రతి ఫైల్ ను ఏ రోజుకు ఆ రోజు అప్డేట్ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. యఫ్.ఐ.అర్ లను, సిడిఎఫ్, పార్ట్-1, పార్ట్-2 రిమాండ్ సిడి, ఛార్జ్ షీట్, కోర్టు డిస్పోజల్ ఆన్లైన్ లో ప్రతి రోజు ఎంటర్ చేయలని ఆదేశించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి క్రైమ్ రేటు తగ్గించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇంస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు. అధికారులు సిబ్బంది ప్రొయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు.

గ్రామాలలో పూర్తి సమాచారాన్ని విపిఓ పోలీస్ అధికారులు తెలుసుకొని ఉండాలని, వారంలో రెండు మూడు సార్లు సంబంధిత గ్రామాలను సందర్శించి ప్రజలకు ఉన్న సమస్యలపై ఆరా తీయాలన్నారు, నేరం జరిగాక ఛేదించే కన్న నేరాలు జరగకుండా ముందస్తుగా గుర్తించి నేరాలు జరుగకుండ చూసుకోవాలని అన్నారు. సైబర్ నేరాల గురించి, మాదక ద్రవ్యాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాల గురించి యువతకు అవగాహన కల్పించాలని అన్నారు. పాత కొత్త నేరస్థుల పై నిఘా ఉంచాలని, గ్రామాలలో జరిగే నేరాలను ముందస్తుగా పసి గట్టి సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డి .ఎస్పి సత్యనారాయణ ,గద్వాల్ ఇంచార్జి సీఐ నాగేశ్వర్ రెడ్డి, ఎస్సై శ్రీకాంత్, పి ఎస్సై లు వెంకటేష్ , స్వాతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితునికి ఎల్.ఓ.సి అందజేసిన ఎమ్మెల్యే జిఎం ఆర్

**కొత్తకోట, అక్టోబర్ 15(నమస్తే ఉదయం):** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని14వ వార్డుకు చెందిన జె. ప్రభాకర్‌కు నిమ్స్ ఆస్పత్రిలో కిడ్నీ సంబంధిత వైద్యం కోసం, సీఎం సహాయ నిధి ద్వారా 2,50,000, రూపాయల ఎల్, ఓ,సి ని స్వయంగా బాధితుని నివాసానికి వెళ్లి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం సహాయ నిధి ద్వారా అందజేయడం జరిగిందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, జిల్లాకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోయేజ్, కృష్ణారెడ్డి, బీచుపల్లి, సుభాష్, భాస్కర్, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.


కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ఎల్ఓసి అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

# గాంధీజీ ఆశయాలతో యువత సన్మార్గంలో ముందుకు సాగాలి : ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

### బాపు బాటలో సత్యశోధన పాదయాత్రలో సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15(నమస్తే ఉదయం):** గాంధీ గ్లోబల్ ఫ్యామిలి, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ ఆధ్వర్యంలో పిల్లల భవిత కోసం చేపట్టిన పాదయాత్ర మంగళవారం గద్వాలకు చేరుకుంది. ఈ సందర్భంగా గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ డాక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన సత్యశోదన పాదయాత్రకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పాదయాత్రలో భాగస్వాములు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కొంతమంది నేడు నాయకులు గాంధీజీని చంపిన వారికి కూడా ప్రోత్సహిస్తున్నారని, ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు. ప్రస్తుత సమాజంలో యువత తప్పుదు మార్గాన ప్రయణిస్తున్నారని, యువతలో మార్పు తీసుకరావడం కోసం ఇలాంటి పాదయాత్రలు చాల అవసరమన్నారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ చైర్మన్ గున్నా రాజేందర్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ...

బాపు బాటలో సత్యశోధన పాదయాత్ర అక్టోబరు 2న అలంపూర్‌లోని జోగులాంబ ఆలయం నుంచి ప్రారంభమై వంద



చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి , గాంధీజీ వేషధరణలో చిన్నారులు

రోజుల పాటు సాగనుందన్నారు. ఈ యాత్ర 2025, జనవరి 12న అచ్చంపేట, నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఉమామహేశ్వర దేవాలయం వద్ద ముగుస్తుందన్నారు. ఈ పాదయాత్రలో చేనేత వస్త్రధారణను ప్రోత్సహించడం, మద్యం, మత్తు మందుల వాడకాలను నివారించడం, స్వదేశీ వైద్యాన్ని ఆదిరించడం, సేంద్రియ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం, యోగా, పౌష్టికాహారం, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్స హించడం, నైతిక, ఆధ్యాత్మిక విలువలతో కూడిన విద్య కోసం కృషి చేయడం, ప్రకృతి పర్యావరణం, జీవ వైవిధ్యాన్ని కాపాడటం, పని సంస్కృతిని పెంపొందిండం, అలాగే సత్యం, అహింస పునాదులుగా సమసమాజాన్ని స్థాపించడానికి అడుగులు వేయడమని పేర్కొన్నారు. అదేవిధంగా వ్యవసాయ రంగంలో కూడా చేనేత రంగంలో కూడా ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులను వాడాలని, విదేశీ వస్తువులకు స్వస్తి చెప్పాలని ప్రజలలో అవగాహన కల్పించే విధంగా ఈ యాత్ర ఉద్దేశమన్నారు. గాంధీజీ వేషాదారణతో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, మాజీ మున్సిపల్ చైర్మన్ జి వేణుగోపాల్, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి,మాజీ ఎంపీపీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.


ఉద్యోగంలో చేరుతున్న నూతన ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

# ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలి: జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15(నమస్తే ఉదయం):** గద్వాల జిల్లాలో కొత్తగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియామకమైన స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయుల కేటాయింపు ప్రక్రియను కలెక్టర్ ప్రారంభించారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు ప్రాధాన్యత ఇస్తు అవసరమైన పాఠశాలలకు కేటాయించడం జరుగుతుందన్నారు. మెరిట్ ఆధారంగా ఆన్ లైన్ పద్ధతిలో పూర్తి పారదర్శకతతో కేటాయింపులు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఇప్పటికే నియామక పత్రాలు అందు కున్న ఉపాధ్యాయ అభ్యర్థులు కేటాయించిన పాఠశాలలో బుధవారం విధులకు ఖచ్చితంగా హాజరు కావాలన్నారు. కేటాయింపులు అనంతరం ఎలాంటి సిఫారసు లకు తావు లేదని, ఉపాధ్యాయులందరూ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, రాబోయే పరీక్షలలొ మంచి ఫలితాలు సాధించి జిల్లాను మొదటి వరుసలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపికైన ఉపాధ్యాయులందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగారావు, జెడ్పి సిఈఓ కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఆజాద్ సేవలు గొప్పవి

**రాజేంద్రనగర్, అక్టోబరు15(నమస్తే ఉదయం):** మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంను యువత ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి


మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నవ యువ యువజన సంఘం సభ్యులు

పేర్కొన్నారు. మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో శ్రీరామ్ నగర్ బుద్వేల్ చారస్తాలో మంగళవారం అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపధ్యక్షులు రమేష్ రెడ్డి మాట్లాడుతు గర్వించదగ్గ గొప్ప మేధావి, క్షిపణి పితామహుడు, భావితరాలకు మార్గదర్శి, భారతరత్న ఏపీజే అబ్దుల్‌కలాం స్ఫూర్తి దేశానికే ఆదర్శమన్నారు. సంస్థ కార్యదర్శి కొంపల్లి జగదీష్, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతు అబ్దుల్ కలాం జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తినిస్తుందని అబ్దుల్ కలాం, తన జీవితంలో పట్టుదల కృషి ఉంటే విజయాలు సాధించడం కష్టం కాదని నిరూపించారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు చిరంజీవి గౌడ్, కిషోర్, అనిల్, రవి తదితరులు పాల్గొన్నారు.



గుర్రంపై విన్యాసాలు చేస్తున్న సిక్కు యువకులు

# రాజేంద్రనగర్‌కు వచ్చిన సిక్కుల మత గురువు

**రాజేంద్రనగర్, అక్టోబరు15(నమస్తే ఉదయం):** పంజాబ్ కు చెందిన సిక్కుల 16వ అధిపతి జర్నల్ జాతేదార్ బాబా జోగా సింగ్ జీ మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ సిక్ చావునీ లోని గురుద్వారా సాహెబ్ బరంబాలా ను సందర్శించారు. అంతేకాకుండా షాహీద్ బాబా అల్బెల్ సింగ్ జీ సహిదీ ఆస్థాన్‌లను సందర్శించారు. గురునానక్ దేవ్ జీ హాకీ గ్రౌండ్‌లోని గుర్రపు స్వారీ షోలను సందర్శించారు. హైదరాబాద్‌లోని సిక్కు చౌనీ మహారాజా రంజిత్ సింగ్ నగర్‌లోని అన్ని సంగత్‌లకు స్వారీ చేసి ఆశీర్వాదాలు అందించారు.


పంజాబ్‌కు చెందిన సిక్కుల మత గురువుకు స్వాగతం పలుకుతున్న సిక్కు సోదరులు





## విధుల పట్ల పోలీస్ అధికారులు అంకితభావంతో

# పనిచేయాలి : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

### వార్షిక తనిఖీల్లో భాగంగా కొత్తకోట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**కొత్తకోట, అక్టోబర్ 15(నమస్తే ఉదయం):** విధుల పట్ల పోలీసులు అధికారులు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని వనపర్తి జిల్లా ఎస్పీరావుల గిరిధర్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని పోలీస్టేషన్ ను వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సందర్శించి స్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్,మెన్ బ్యారెక్, టెక్నికల్ రూం,పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, ఏ ఏ ప్రాంతాలలో నేరాలు, రోడ్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

పోలీస్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ ...

న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యతని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు.కొత్తకోట పట్టణంలో

అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని సూచించారు.

అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషి చేయాలని తెలిపారు.

ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని పేర్కొన్నారు.

డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్‌ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేలా దిశగా చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24x7 గస్తీ నిర్వహించేటట్లు ఆయా సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.

రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు మరియు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో మరియు ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు గ్రామాల విపిఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయ అని అడిగి తెలుసుకొని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

విధినిర్వహణలో పోలీస్ అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్, శివ కుమార్, కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం..

### అస్తవ్యస్తంగా మారిన గ్రామపంచాయతీ వ్యవస్థ

### గుంతలను తలపిస్తున్న అంతర్గత రోడ్లు

### సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని ప్రజల ఆందోళన

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15(నమస్తే ఉదయం):** పల్లెల్లో పారిశుధ్యం పడ కేసింది. ఎక్కడపడితే అక్కడ మురుగునీరు నిలిచి దుర్వాసన వెద జల్లుతోంది. మురుగు కాలువలు లేకపోవడంతో ఇళ్లల్లోని నీరు రోడ్లపై నిలిచిపోయి నీటిగుంతలను తలపిస్తున్నాయి. పట్టించుకోవాల్సిన ప్రత్యేక పరిపాలన అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పల్లెలవైపు కన్నెత్తి చూడడం లేదు

వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు వ్యాపించి ప్రజలు రోగాల బారిన పడి ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ధరూర్, కేటీ దొడ్డి, గట్టు గద్వాల, మల్దకల్ మండలాలోని అయా గ్రామాలలో పారిశుధ్యం పరాకాష్ట చేరుకోంది. దేశానికి పట్టుకొమ్మలుగా భావించే పల్లెలకు అధికారుల నిర్లక్ష్యం కారణంగా జ్వరం పట్టుకుంది. మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి రోగాల బారిన పడి ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. పచ్చగా, ఆరోగ్యంగా ఉండాల్సిన పల్లెలు పారిశుధ్య లోపంతో కొట్టుమిట్టాడుతున్నాయి.

#### పల్లెలో కనిపించని స్పెషల్ ఆఫీసర్ల పాలన

గ్రామ సర్పంచ్ల పదవి కాలం 2024 జనవరి 31 నాటికి ముగియడంతో పల్లెల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. వారి పదవీకాలం ముగిసిన గత 9 నెలలు కావస్తుంది. వారి స్థానంలో స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ స్పెషల్ ఆఫీసర్లు సమయపాలన పాటించకుండా కనీసం గ్రామ పంచాయతీ కార్యాలయాలకు హాజరు కాకపోవడంతో గ్రామాల్లో సమస్యలు పడకేస్తున్నాయంటూ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. స్పెషల్ ఆఫీసర్లు కార్యాలయానికి వచ్చి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏదైనా సమస్య ను చెప్పుకుందాం అంటే అధికారులు అందుబాటులో ఉండటంలేదని మేము ఎవరితో చెప్పుకోవాలన్నారు.

గ్రామపంచాయతీకి ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోగా సమస్యలను పరిష్కరించడంలో అలసత్వం ఏర్పడుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారని సమాధానం చెబుతున్నట్లు వారు తెలిపారు.

## కొండగట్టులో ఘనంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ

# ఎమ్మెల్యే అరకపూడి గాంధీ జన్మదిన వేడుకలు...

### శుభాకాంక్షలు తెలిపిన పాపిరెడ్డి నగర్ కాంగ్రెస్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి...

**కూకట్‌పల్లి,అక్టోబర్ 15 (నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్ర పీఏసీ చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ జన్మదిన సందర్భంగా కొండగట్టు శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీధర్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆరికిపూడి గాంధీ నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలమాలలు



వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు లక్ష్మీనారాయణ, చర్ల రామ కృష్ణా రెడ్డి, నాగేశ్వర రావు, తడికల రాజి రెడ్డి, ఎల్లం నాయుడు, డాకూరి అక్కి రెడ్డి, సత్య నారాయణ రెడ్డి, అబ్బులు, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్, సాయి, టైల్స్ శ్రీను , ఇతర నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గజమాలతో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని సన్మానిస్తున్న నాయకులు



ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ జన్మదినం సందర్భంగా సన్మానిస్తున్న నాయకులు

# ఘనంగాఎమ్మెల్యే గాంధీ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్...

**కూకట్‌పల్లి,అక్టోబర్ 15 (నమస్తే ఉదయం):** శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు పి ఏ సి ఛైర్మన్, అరికెపుడి గాంధీ జన్మదినం సందర్భంగా గాంధీ కొండగట్టు అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ తోపాటు డివిజన్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు బోయ కిషన్, జిల్లా వెంకటేష్, భాస్కర్ రెడ్డి, మహేష్, లాలన్, సాయి, కార్తిక్ తో పాటు డివిజన్ నాయకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో

# మందుల కొరత తీర్చాలి


### - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్

**కొత్తకోట, అక్టోబర్ 15(నమస్తే ఉదయం):** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో మందుల కొరత ఏర్పడిందని ప్రభుత్వ అధికారులు పాలకులు సామాన్య ప్రజలకు మందుల కొరతను తీర్చాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ అన్నారు. ప్రతినిత్యము కొత్తకోట కు పల్లెల నుండి ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ రోగాలతో పేషెంట్లు వైద్యం నిమిత్తము రావడం జరుగుతుందని టిటి, ఇంజక్షన్ బిపి, మొదలగు మందుల కొరత విపరీతంగా ఉండడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన చెప్పారు. ఆసుపత్రిలో డాక్టర్లు సిస్టర్లు ఉంటారు తప్ప నిరుపేదలకు కావలసిన మందులు మాత్రం లేవని అన్నారు, జ్వరం,జలుబు,కాలుకు చేతికి గాయాలైన కనీసం ఐడిన్, కూడా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టిటి ఇంజక్షన్ కోసం బయట మెడికల్ షాప్‌కు డాక్టర్లు,సిబ్బంది పంపిస్తున్నారని

మెడికల్ అధికారులు స్పందించాలి సామాన్య నిరుపేద ప్రజలకు ఉచితంగా అందించే మందులను సకాలంలో ఉంచాలని చెప్పారు.

గత ప్రభుత్వము ఆస్పత్రుల్లో డెలివరీ అయినవారికి 5000, రూపాయలు విలువగల బాదంపప్పు, జీడిపప్పు, తేనే,పల్లిపట్టీలు, మొదలాగు వాటిని అందించే వారని ఆడపిల్ల జన్మిస్తే 13,000 మగ పిల్లవాడు జన్మిస్తే 12,000 చొప్పున అందించేవారని ఆయన గుర్తు చేశారు.

ప్రస్తుతం సీజన్‌లో వచ్చే వ్యాధులకు మందులను ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.



పీడీపీ నుంచి ఉప్పర్‌పల్లి రోడ్డులో ద్విచక్రవాహనంపై ప్రమాదకరమైన స్టంట్‌లు చేస్తున్న యువకుడు

# రోడ్లపై ప్రమాదకరమైన స్టంట్‌లు

**రాజేంద్రనగర్, ఆక్టోబరు15(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పీడీపీ చౌరస్తా నుంచి ఉప్పర్‌పల్లి వెళ్లే పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్ వే రోడ్డులో యువత ద్విచక్రవాహనంపై ప్రమాదకరమైన స్టంట్ లు చేస్తూ మంగళవారం హాల్ చల్ చేశారు.

రీల్స్ కోసం రోడ్డ పై మోటర్ సైకిల్ తో ప్రమాదకరమైన స్టంట్స్ చేయడంతో పక్క నుంచి వాహనాలు నడిపే వారు భయబ్రాంతులకు గురయ్యారు. స్టంట్స్ చేస్తూ యువకుల చాలా సేపు హంగామా చేశారు. బైక్ ముందు వీల్స్ పైకి లేపి రెండు కిలోమీటర్ల మేర ప్రమాదకరమైన స్టంట్స్ చేసిన పోకిరిలు. రీల్స్ కోసం తెల్లవారుజామున రోడ్డు పైకి చేరుకున్న యువకులు. వీటిని అరికట్టాలంటున్న ప్రజలు..

# నవతరానికి ప్రేరణ అబ్దుల్ కలామ్

### కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి

### ఘనంగా అబ్దుల్ కలామ్ జయంతి

**కొత్తకోట, అక్టోబర్ 15(నమస్తే ఉదయం):** ఒక సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నత శిఖరాలను అధిరోహించిన మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ నేటి తరతరానికి స్ఫూర్తిగా నిలిచిన మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త స్వర్గీయులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట పట్టణంలోని శాఖ గ్రంధాలయంలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమం లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు అణ్వాయుధ పరీక్షలలో భారతదేశాన్ని అను శక్తిగా



మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న నాయకులు

పటిష్టం చేసి, దేశానికి తొలి మిస్సైల్ ను అందించిన ఘనత అబ్దుల్ కలాం దేనిని జాతీయ హీరోగా నిలబెట్టి ఆయనకు పద్మభూషణ్, పద్మ విభూషణ్, భారతరత్న అవార్డులు వరించాయని చెప్పారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి సైన్స్ మరియు టెక్నాలజీని అభివృద్ధి చేసి తది శ్వాస వరకు భారత మాత సేవలో ధరించి యువత భవిత కోసం భారత యువతను తట్టి లేపి తపించిన మహా తపస్వి మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎండి తాజుద్దీన్, సంద వెంకటేష్, ఆశన్న ముదిరాజ్, బాల్ రెడ్డి, రసూల్, వెంకటేష్, నరేష్, మస్తాన్, చంద్రబాబు, హనుమంత్ రెడ్డి, జెకె రాజ్, వెంకటేష్, సర్దార్, రాజు, ఎం కృష్ణరాజు తదితరులు ఘనంగా నివాళులర్పించారు.


Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733